

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ఆయుధాలతో సాధించలేనిది అహింస మార్గంతో సాధించిన గాంధీ..

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 02 ప్రభాతవార్త :** ఆయుధాలతో సాధించలేనిది అహింసతో సాధించిన గాంధీ మార్గం అన్ని వేళలా ఆచరణీయం గాంధీ కలలు కన్న స్వచ్ఛ భారత్ ను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలి. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి భారతదేశ స్వతంత్ర పోరాట సమయంలో ఆధునిక మారణాయుధాలు కలిగిన బ్రిటిష్ వారితో



మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎదురు వెళ్లి అదే ఆయుధాలతో పోరాటం చేయడం వల్ల ఫలితం ఉండదని గ్రహించిన గాంధీ అహింసా వాదంతో తిరుగులేని ఆయుధాన్ని బ్రిటిష్ వారిపై ప్రయోగించి, వారు ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొంటూ చాలా చాకచాక్యంగా స్వాతంత్రాన్ని సంపాదించాలని ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ పొందాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కార్యాలయాల సమీకృత భవన ప్రాంగణంలో బుధవారం జాతీపిత మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమాజం ఆర్థికంగా , వ్యవసాయకంగా, విద్య ,వైద్య రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆశించిన గాంధీజి కన్న కలలు సహకారం అవుతున్నాయని ఆయన అన్నారు. ప్రశ్నించడానికి భయపడే ఆనాటి సమాజంలో అందరినీ ఒక తాటిపైకి తీసుకోచ్చి శాంతియుతంగా అహింసా మార్గంలో నడిపించి బ్రిటిష్ వారిలో వణుకు పుట్టించిన గాంధీ ఆలోచన విధానం నేటికి విశేషంగానే చెప్పబడుతుందని ఆయన అన్నారు. అనంతరం డాక్టర్ కే.వి.ఆర్ వీరయ్య మహాత్మ గాంధీ పై రచించిన ఆత్మకథ లేక సత్యశోధక పుస్తకాన్ని ఆవిష్కరించారు. పుస్తక రచయిత కమటం వీరయ్యను శాలువాతో సత్కరించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది బాపూజికి నివాళులర్పించారు.

## భారతజాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ

### గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి భారతజాతికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మహాత్మాగాంధీజీ 155వ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక



గాంధీ చౌక్ గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసిన జిల్లా కలెక్టర్

పాత బస్టాండు వద్ద గల గాంధీజీ విగ్రహానికి , అలాగే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ అహింస సత్యాగ్రహ సిద్దాంతాలతో భారత స్వాతంత్రం కోసం శాంతియుతవమైన మార్గంలో పోరాడిన యోధుడని అన్నారు. దారిద్రనిర్మూలనకు, సామాజిక సమానత్వం కోసం కృషి చేసారని, దేశ స్వాతంత్ర్యం సాధనలో వారి పాత్ర కీలకమని గాంధీజీ సేవలను ఆయన కొనియాడారు. మహాత్మాగాంధీ జీవితం, ఆలోచనలు అందరికి స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ అహింస, సత్యం, ప్రేమ మార్గంలో గాంధీజీ అడుగుజాడల్లో ఆయన ఆశయాలకు అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అలాగే జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్, జిల్లా పరిషత్ సీఈఓ కాంతమ్మ, ఏఓ వీరభద్రప్ప, తాహసిల్దార్ మల్లికార్జున్, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## గాంధీ అడుగుజాడల్లో నడుద్దాం..

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

### పాలమూరులో గాంధీజీ విగ్రహం ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 02 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీజీ అడుగు జాడల్లో నడుద్దామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహాత్ముడి జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం అశోక్ టాకీస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



గాంధీజి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

ఆవిష్కరించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అన్నారు. ప్రతి ఒక్కరూ విద్య, వైద్యం, మెరుగైన జీవనాన్ని పొందినప్పుడే నిజమైన స్వాతంత్రం సిద్ధించినట్లని ఆనాడే మహాత్ముడు సూచించారని, అందుకే ఈ ప్రజా ప్రభుత్వం ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రతతి పేదవాడి పెదాలపైన చిరునవ్వు చూడాలనే సంకల్పంతో పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీజీఎంఎఫ్‌సి ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ షబ్బీర్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బెక్కరి అనిత, వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్, మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఎస్పీ వెంకటేష్, సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, షా ఫైసల్, అవేజ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల జయంతి నిర్వహించారు. వవారి చిత్రపటాలకు ఎమ్మెల్యే తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సమాజ సేవలకు సన్మానం..

**గద్వాల, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** గద్వాల జిల్లాలో వివిధ రంగాలలో సమాజానికి ఉత్తమ సేవలు అందించి నందుకుగాను గాందధీ జయంతి సందర్భంగా నలుగురు కార్మికులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ కలెక్టర్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరిలో సైదమ్మ మున్సిపల్ స్వీపర్, హరి ప్రసాద్ కా



వివిధ రంగాలలో సేవలందించిన వారికి సన్మానం చేసిన కలెక్టర్

మాటి మున్సిపాలిటీ గద్వాల్,శ్రీదేవి ఆశవర్కర్ అర్బన్ హెల్త్‌సెంటర్ గద్వాల శ్రీలక్ష్మిదేవి ఔట్ రిచ్ వర్కర్, బాలల రక్షణ భవనం గద్వాల (ఈమె బాలల హక్కుల రక్షణ చైల్డ్ లేబర్ బాల్య వివాహాల నిర్మూలనకు ఎంతగానో కృషి చేసింది.

## గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం:ఎస్పీ

**నారాయణపేట టౌన్,అక్టోబరు 02 ప్రభాతవార్త :** మహా త్మాగాంధి జయంతిని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి మహాత్మా జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్2న మనం జరుపుకునే గాంధీజయంతిని



గాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న ఎస్పీ

ఐక్యరాజ్య సమితి ప్రకటన తర్వాత ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ అహింస దినంగా జరుపుకుంటారు. సత్యం, అహింస, సత్యాగ్రహం అనే మూడు ఆయుధాలతో బ్రిటిస్ వారిపై పోరాటం చేసి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గొప్ప యోధుడు గాంధీజీ అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డిఎఆర్) ఎండి రియాజ్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు శివశంకర్, సునిత, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి మాఫీయా మాయాజాలం..




- గోరంత అనుమతితో కొండంత తవ్వకాలు..
- నామమాత్రపు బిల్లులతో ప్రభుత్వ ఆదాయానికి గండి...
- మైనింగ్ అధికారుల కనుసన్నల్లో అక్రమార్కుల ఆగడాలు...
- నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతున్న అధికారులు...
- కనుమరుగవుతున్న గుట్టలు, పర్యావరణం..

**వనపర్తి ప్రతినిధి అక్టోబర్ 02 ప్రభాతవార్త :** జిల్లాలో మట్టి మాఫియా అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జిల్లా నలుమూలలలో ఉన్న పర్యావరణం దెబ్బతినేలా గుట్టలకు కేకు ముక్కల వలే తవ్వుతూ సొమ్ము చేసుకుంటున్నారు. మట్టి మాఫియా అక్రమాలతో జిల్లాల్లో ఉన్న గుట్టలు కరిగిపోతున్నాయి. నిబంధనలలోని లోపాలను అస్త్రాలుగా వాడుకొని అడ్డదారులలో అక్రమాలకు పాల్పడుతున్న మాఫియా పంటకు పనికిరాని పట్ట కలిగిన భూమి నుండి కొంత మొత్తానికి అనుమతిని పొంది ప్రభుత్వ స్థలాలలో అడ్డు అదుపు లేకుండా యదేచ్ఛగా మట్టి తరలింపు చేస్తున్నారు. ఒకటి రెండు బిల్లులతోనే ఉదయం నుండి రాత్రి వరకు టిప్పర్ల సహాయంతో మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో మట్టి మాఫియాకు మరింత బలం చేకూరుతుంది. అధికారుల కనుసనులలోనే మట్టి మాఫియా అక్రమాలలు నెలకొంటున్నాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. బిల్లు లేని వాహనాలను అడ్డుకున్న సమయాలలోనే మట్టి తరలింపుకు అనుమతులు తీసుకుంటున్నారని లేదంటే యథేచ్ఛగా ఇష్టానుసారం మట్టి తరలింపు చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు అధికారుల పర్యవేక్షణతో మట్టిని తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేసి కొన్ని వాహనాలకు మాత్రమే నామమాత్రపు జరిమానాలు విధిస్తూ చేతులు దులుపుకుంటున్న అధికారులు గుట్టలు త్రవ్వుతూ చెరువుల ఆక్రమణలకు పాల్పడుతూ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న వారిపై పోరాడి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అడ్డుకట్ట వేస్తారా లేదా వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



మట్టిని త్రవ్వుతున్న హిటాచి మిషన్లు

## గాంధీజీ సత్యం, అహింస మార్గమే నేటికి ఆదర్శం...

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్
- మహత్ముడి ఆశయ సాధనకు కృషి చేద్దాం...
- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 02 ప్రభాతవార్త:** గాంధీజీ సత్యం, అహింస మార్గమే నేటికి ఆదర్శమని, జాతిపిత మహాత్మాగాంధీ జీవితమార్గం అనుసరణీయమని, ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు అన్నారు. బుధవారం అక్టోబర్ 02 గాంధీ జయంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఉన్న మహాత్మాగాంధీజీ విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావడంలో గాంధీ పాత్ర మరువలేనిదన్నారు. గాంధీజీ సత్యం, అహింస మార్గమే నేటికి ఆదర్శం, అహింసను ఆయుధంగా చేసుకొని ఎన్నో ఉద్యమాల ద్వారా దేశ ప్రజలను స్వాతంత్రం కోసం ముందుకు నడిపిన మహానీయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరికి గాంధీజీ కలలు కన్న ఆశయ సాధనకు కృషి చేయాలని వారు కోరారు. హింసాయుత ఉద్యమాలు చేసేవారు గాంధీజీ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరముందన్నారు. ఆనాడు మహాత్ముడు చెప్పిన స్వచ్ఛత, పరిశుభ్రత అనేమాటలు నేడు పట్టణాలతో సహా పల్లెపల్లెలు పాటిస్తున్నాయన్నా రు. దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అన్న జాతిపిత నినాదాన్ని చాటుతూ దేశంలో గ్రామాలు ప్రగతి సాధిస్తున్నాయన్నారు. మహనీయుడి అడుగుజాడల్లో యువత నడువాలని వారు కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన, కమిషనర్ నరేష్‌బాబు, కౌన్సిలర్లు బాబురావు, సునీందర్, నిజాముద్దిన్, పద్మ, నాయకులు భూదానం సుబ్బారావు, కందికొండ మోహన్ తదితరులు ఉన్నారు.



గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

### గాంధీ చూపిన శాంతి, అహింసా మార్గం ప్రపంచానికే మార్గదర్శకం..

**జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్**

గాంధీ చూపిన శాంతి, అహింసా మార్గం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచిందని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. బుధవారం మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అహింసా సిద్దాంతంతో ఏదైనా సాధించవచ్చునని, ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు మహాత్మాగాంధీ అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశమైన గాందీ చూపిన మార్గమే శిరోధార్యమని తెలుసుకొని పాటిస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఎడీడీఎల్ఎస్పీ సీహెచ్ రామేశ్వర్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కనకయ్య, ఆర్ఐ జగన్, ఆర్ఎస్ఐ గౌష్ పాషతో పాటు దాదాపుగా 40 మంది పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అమ్మవారి విభిన్న రూపాలే శరన్నవరాత్రులు..

- తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలు,తొమ్మిది అవతారాలు..
- అష్టమి రోజున దుర్గాదేవిగా కొలువు..దుర్గాష్టమిగా ఖ్యాతి..
- అమావాస్య మరుసటి రోజు నుంచి దేవీ నవరాత్రులు ఆరంభం..
- భక్తులు,అమ్మలక్కలతో ఆలయాలు, గ్రామ చావిడీలలో హోరెత్తనున్న దసరా ఉత్సవాల సంబురాలు..

**భూత్పూర్,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** జగన్మాత పార్వతీదేవీ శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలలో భక్తులకు దర్శనమిస్తుంది.దుర్గా శరన్నవరాత్రులు ప్రతీ ఏటా ఆశ్వీయుజ కృష్ణపక్ష అమావాస్య మరుసటి రోజు బహుళ శుద్ధ పాడ్యమి రోజు నుంచి ఆరంభమై దశమి వరకు ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.శరన్నవరాత్రులతో పాటు తెలంగాణ రాష్ట్ర పండుగ సంబురాలు కూడా నిర్వహిస్తారు.అమ్మవారిని తొలిరోజు అక్టోబర్ 3న గురువారం ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి రోజున బాలాత్రిపుర సుందరీదేవిగా, రెండో రోజు అక్టోబర్ 4న శుక్రవారం ఆశ్వీయుజ శుద్ధ విదియ రోజున గాయత్రీదేవిగాను, మూడో రోజు అక్టోబర్ 5న శనివారం ఆశ్వీ యుజ శుద్ధ తదియ రోజున అన్నపూర్ణాదేవిగాను,నాల్గో రోజు అక్టోబర్ 6న ఆదివారం ఆశ్వీయుజ శుద్ధ చవితి రోజున లలితా త్రిపుర సుందరీదేవిగా,ఐదో రోజు అక్టోబర్ 7న సోమవారం అశ్వీయుజ శుద్ధ పంచమి రోజున మహా చండీదేవిగా,ఆరో రోజు అక్టోబర్ 8న మంగళవారం ఆశ్వీయుజ శుద్ధ షష్టి రోజున అమ్మవారు మహాలక్ష్మిదేవిగా,ఏడో రోజు అక్టోబర్ 9న బుధవారం ఆశ్వీయుజ శుద్ధ సప్త మి రోజున సరస్వతీదేవిగాను,ఎనిమిదో రోజు అక్టోబర్ 10న గురువారం ఆశ్వీయుజ శుద్ధ అష్టమి రోజున అమ్మవారు దుర్గాదేవిగాను, తొమ్మిదో రోజు అక్టోబర్ 11న శుక్రవారం అశ్వీయుజ శుద్ధ నవమి రోజున అమ్మవారు మహిషాసురమర్ధినిదేవిగాను,దశమి రోజు అక్టోబర్ 12న అశ్వీయుజ శుద్ధ దశమి రోజున రాజరాజేశ్వరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు.తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలలో దర్శనమిచ్చే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ముఖ్యంగా మహిళా భక్తులు తండోపతండాలు అమ్మవారి ప్రతిష్ఠంపబడిన ఆలయాలకు తరలివస్తారు.భిన్న రూపాలు,విభిన్న అలంకారాలతో కన్నులు మిరుమిట్లు గొలిపే దీప,విద్యుత్ కాంతులతో ఆలయాలు మెరిసిపోగా,భక్తులు అమ్మవారిని దర్శించుకుని మురిసిపోతారు.తొమ్మిది రోజులు తొమ్మిది అలంకరణలు,తొమ్మిది రంగుల చీరలు,తొమ్మిది రకాల నైవేద్యాలు,తొమ్మిది రకాల పువ్వులు,తొమ్మిది మంత్రాలు,తొమ్మిది రకాల దానాలు చేస్తారు.తొమ్మిది రోజులు అమ్మవారిని తొమ్మిది రకాలుగా కొలుస్తూ,నైవేద్యాలను సమర్పిస్తూ పదో రోజు అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుతో తటాకాలు, చెరువులు,కుంటలలో నీటిలో వదిలి నిమజ్జనం చేస్తారు.

**బతుకమ్మ సంబరాలు**

దసరా అంటేనే దేవీ శరన్నవరాత్రులు,బతుకమ్మ సంబురాలు వెరసి దసరా ఉత్సవ వేడుకలని చెప్పవచ్చు.ప్రతీ ఏటా ఆశ్వీయుజ మాసంలో వచ్చే బహుళ అమావాస్యే మహాలయ అమావస్యంటారు.ఈ అమావాస్య పితృతర్పణాలకు ప్రతీతి దీన్నే తెలంగాణ భాషలో పెత్తరమాస లేదా పెద్దల పండుగని అంటారు..మరుసటి రోజు బతుకమ్మతో పాటు దేవీ శరన్నవరాత్రుల ఆరంభమౌతాయి. తొమ్మిది రోజుల పాటు అటు బతుకమ్మ,ఇటు శరన్నవరాత్రులతో ఆలయాలు,గ్రామ చావిడీలు హోరెత్తుతాయనే చెప్పాలి.శరన్నవరాత్రులలో అమ్మవారిని తొమ్మిది రూపాలలో కొలిచినట్లే బతుకమ్మను తొమ్మిది రోజుల పాటు అనునిత్యం తీరొక్క పువ్వులతో అందంగా అలంకరించి అమ్మలక్కలందరూ ఆటపాటలతో అలరిస్తారు.పదో రోజు బతుకమ్మలను సమీపంలోని తటాకాలు,కొలనులు, కుంటలు,చెర్వులలో నిమజ్జనం చేస్తారు.తొలిరోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మగా,రెండో రోజు అటుకుల బతుకమ్మగా,మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మగా, నాల్గో రోజు నాన బియ్యం బతుకమ్మగా. ఐదో రోజు అట్ల బతుకమ్మగా,ఆరో రోజు అలిగిన బతుకమ్మగా,ఏడో రోజు వేపకాయల బతుకమ్మగా,ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మగా,తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా తొమ్మిది రోజుల పాటు కొలుస్తారు.తొమ్మిది రోజుల అనంతరం బతుకమ్మలను నీటిలో వదిలి నిమజ్జనం చేస్తారు.ఇలా దసరా పండుగ అంటేనే దేవీశరన్నవరాత్రులు,బతుకమ్మ సంబురాలతో దసరా పండుగ ఉత్సవాలు ముగుస్తాయని చెప్పవచ్చు.

## మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో సిఎంతో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల



వేడుకల్లో పాల్గొన్న సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే

**గద్వాల, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** హైదరాబాదులోని బాపు ఘాట్లో మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈసందర్భంగా బాపుఘాట్లో మహాత్ముని స్మారకానికి సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి నివాళులు అర్పించారు.మంత్రులు జూపల్లి కృష్ణరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నంకృష్ణరావు,పొంగులేటిశ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సేవా-స్వచ్ఛ ఆసుపత్రి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



స్వచ్ఛ సేవా-స్వచ్ఛ ఆసుపత్రి కార్యక్రమంలో ఎమ్మెల్యే

**కల్వకుర్తి, అక్టోబర్ 02 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో బుధవారం సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ సేవా-స్వచ్ఛ ఆసుపత్రి కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆసుపత్రిలో రోగులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు పరిసరాలు పరిశుభ్రతపై సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఆసుపత్రి ఆవరణలో సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు మహాత్ముడు చెప్పిన స్వచ్ఛత, పరిశుభ్రత అనే మాటలు నేడు పట్టణాలతో సహా పల్లె పల్లెలు పాటిస్తున్నాయన్నారు. దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అన్న జాతిపిత నినాదాన్ని చాటుతూ దేశంలో గ్రామాలు ప్రగతి సాధిస్తున్నాయన్నారు. మహనీయుడి అడుగుజాడల్లో యువత నడువాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఆసుపత్రి వైద్యులు యశోదభాయి, వైద్యులు, వైద్యసిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## డీఎస్సీ ఫలితాల్లో జిల్లా నాలుగో ర్యాంకు

**సాధించిన యువకుడికి ఘన సన్మానం**

**కోయిల్‌కొండ, అక్టోబరు 02 ప్రభాతవార్త :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ఫలితాలను ప్రకటించడంతో మండలంలోని అంకిళ్ల గ్రామానికి చెందిన కావలి వెంకట్‌రాములు మహబూబ్‌నగర్ జిల్లా ఓపెన్ కేటగిరిలో నాల్గవ ర్యాంకు సాధించడంతో గ్రామస్తులు ఆయనను అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కావలి వెంకట్‌రాములు ఎంతో కష్టపడి చదివి డీఎస్సీ ఫలితాలలో విజయదుందుబి మోగించినందుకు గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంపత్‌కుమార్ కావలి వెంకట్రాములు ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, రాజన్న, నర్సింలుగౌడ్, ఖతల్, రాములు తదితరులు పాల్గొన్నారు.


కావలి గోపాల్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

## విప్లవానికి బాటలు వేసిన లాల్ బహదూర్ శాస్త్రి

**జెడ్పి చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మునిసిపల్ చైర్మన్ కేశవ్...**

**గద్వాల , అక్టోబర్ 2, ప్రభాతవార్త:** గాంధీ స్ఫూర్తితో ముందుకు సాగి దేశభక్తి, నిజాయితీ, ప్రయోగాలు, పవిత్ర, సత్యం, ఆత్మాభిమానం ఉఛ్వాస నిశ్వాసలుగా, జీవించినవాడు లాల్ బహదూర్ శాస్త్రి అని కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ మార్గ్ స్మృతి వనం దగ్గర లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్నికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంఛార్జ్ సరిత తిరుపతయ్య, మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రమంత్రిగా, ప్రధాన మంత్రిగా ఉన్నంతకాలం ఎన్నో నూతన ప్రయోగాలను ఆయన ఆవిష్కరించారన్నారు. జవానులను, రైతులను సమానంగా భావించారని, ఒకరు యుద్ధక్షేత్రంలో ఉంటారు, ఇంకొకరు వ్యవసాయ క్షేత్రంలో ఉంటారని జై జవాన్ జై కిసాన్ నినాదం తీసుకువచ్చినవారు లాల్ బహుదూర్ శాస్త్రి అన్నారు. స్మరించుకుంటూ, వ్యవసాయ విప్లవానికి గ్రీన్ రెవల్యూషన్ కు బాటలు వేసింది కూడా ఈయనే అన్నారు. పంటకు ఎంతో విలువ ఇచ్చారో, పాడికి కూడా అంతే విలువ ఇచ్చారన్నారు. శ్వేతవిప్లవం తెచ్చింది లాల్ బహదూర్ శాస్త్రి అని కొనియడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఆయా మండల, గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఖిల్లా వాసుడికి డాక్టరేట్ ప్రధానం..

**ఖిల్లాగణపురం అక్టోబర్ 02 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కమాలుద్దీన్పూర్ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే శివకుమార్ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పి.హెచ్.డి పట్టాను పొందినట్లు గ్రామస్తులు తెలిపారు. శివకుమార్ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖల్లో దార్ల వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో దక్షిణాంధ్ర యుగంలోని శాంత్ వన కావ్యాలు భాష సాహిత్యల అనుశీలన,అనే అంశంపై పరిశోదనలు పూర్తి చేశాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 24వ కాన్వికేషన్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారి గ్లోబల్ ఫిష్ ఆడిటోరియంలో అక్టోబర్ ఒకటవ తేదీ నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,ప్రొఫెసర్ బస్సుకర్ జగదీశ్వరరావు వయసు ఛాన్సర్ గార్ల చేతుల మీదుగా డాక్టర్ పట్టాను ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. జిల్లాకు చెందిన ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన శివకుమార్ కు డాక్టరేట్ పట్టా రావడంతో మండల ప్రజలతోపాటు జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్
పట్టాను పొందుతున్న శివకుమార్ ముదిరాజ్

## క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉంటుంది..

**జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి బీ ఎస్ ఆనంద్**

**గద్వాల , అక్టోబర్ 2, ప్రభాతవార్త:** క్రీడలలో ప్రతిభ చాటిన వారికి ఉద్యోగాల్లో ప్రార్ధనగా ఉంటుందని జిల్లా క్రీడల అభివృద్ధికి అధికారి బి ఎస్ ఆనంద్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు బుధవారం గద్వాల పట్టణంలో ఇండోర్ స్టేడియంలో జరిగాయి. పోటీలను డివైఎస్ఓ డాక్టర్ ఆనంద్, ఎస్జీఫ్ కార్యదర్శి జితేందర్‌లు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడారు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. విద్యార్థి దశ నుంచి క్రీడలలో పాల్గొనాలని,ఆరోగ్యంతో పాటు మానసిక వికాసఅభివృద్ధి పెంపొందుతుందన్నారు. క్రీడల్లో ప్రతిభ కనభరిచిన వారికి ఉద్యోగంలో అవకాశాలు వుంటాయని వారు అన్నారు. అండర్ 14,16,18,20 విభాగాలలో 60,100,400,800. 1కిమి లాంగ్ జంప్, హైజంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో ప్రతిభ కలిగిన వారిని ఎంపిక చేసి ఈనెల 7,8 తేదీ లలో హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా అధ్యక్షుడు బీసన్న, కార్యదర్శి సతీషకుమార్‌లు తెలిపారు. పోటీలకు జిల్లాలోని 350 క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగేశబాబు, ఆనంద్, కృష్ణఎయ్య, ఆంజనేయులు ఆశోక్, భీమేష్, గణేష్ పాల్గొన్నారు.


పోటీలు ప్రారంభిస్తున్న జిల్లా క్రీడల అధికారి బీఎస్ ఆనంద్

## నేటి నుంచి దేవీ దసరా శరన్నవరాత్రోత్సవాలు...

**ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బిల్లకంటి హరిబాబు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 02 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్స వాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఏర్పాట్లను ప్రారంభించారు. నేటి నుంచి కొనసాగే 54వ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు ఆధ్వర్యంలో శ్రీనివాస సిండికేట్ మరియు పలు ఆర్యవైశ్య సిండికెట్ల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ గురువారం ఉదయం 8.30 గంటల నుంచి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో గల శివాలయం నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు కొనసాగుతోందని, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు శోభయా మానంగా సాంస్కృతిక కార్యక్రమాలతో యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రకు అన్ని వర్గాల ప్రజలు హజరు కావాలని కోరారు. ఆలయంలో 9 రోజుల పాటు పూజలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా సాయంకాలం వేల పూజా కార్యక్రమాల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబు తెలిపారు.



## ఘనంగా కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం

**కొత్తకోట అక్టోబర్ 02 ప్రభాతవార్త :** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ 26వ వసంతాల ఆవిర్భావ వేడుకలు జరుపుకు న్న ట్లు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం వెంకట రాములు తెలి పారు. ముందుగా కెవిపిఎస్ జండాను ఎగరవేశారు. అనంతరం ప్రజానాట్యమండలి ఎస్‌పిఆర్‌డి జిల్లా నాయకులు కే వెంకటేష్,కే చెన్నయ్యలు మాట్లాడుతూ కెవిపిఎస్ ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంటరాని తనం కుల వివక్షకు వ్యతిరేకంగా చారిత్రాక అవసరంగా కెవిపిఎస్ ఏర్పడిందని దళితులపై జరిగే దాడులకు వ్యతిరేకంగా అంటరానితనానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనివర్ధన్, చిరంజీవి,మాసన్న, మిద్దె కురుమూర్తి, రాములు తదితరులు పాల్గొన్నారు.


మదనాపూర్ లో కెవిపిఎస్ ఆవిర్భావ వేడుకలు

### మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం

# ఎంతో సంతోషకరంగా ఉంది

**-ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు..**

**కల్వకుర్తి, అక్టోబర్ 02 ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ చూపిన అడుగుజాడల్లో నడుద్దామని వాసవీక్లబ్ కేసీజీఎఫ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. మహాత్ముడి గాంధీ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్, బస్టాండ్, మార్కెట్‌యార్డ్, గ్రామ పంచాయతీ, వాసవీక్లబ్ భవనంలో గాంధీ విగ్రహాలకు గాంధీ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్, కేసీజీఎఫ్, వనితాక్లబ్, అవోపా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖానాలో పండ్ల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో వాసవీక్లబ్ అదనపు కోశాధికారి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అశోక్, క్లబ్ సభ్యులు శంకర్, మనోహర్, అశోక్, కృష్ణయ్య, నారాయణ, రాజు, రఘు, మోహన్ తదితరులు ఉన్నారు. అదే విధంగా క్లాస్మెట్ క్లబ్ అవోపా సంఘాల ఆధ్వర్యంలో సభ్యులు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అవోపా అధ్యక్షులు సతీష్‌గుప్త, రాజేందర్, శోభన్‌బాబు, లక్ష్మి నరసింహ స్వామి, శ్రీనివాసులు, జంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

**మహాత్ముని బాటలో నడుద్దాం..**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం లయన్స్‌క్లబ్ కల్వకుర్తి, ఆర్యవైశ్య మహసభ ఆధ్వర్యంలో మహాత్మునికి ఘన నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బొక్కలకుంట రోడ్డు, బస్టాండ్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ గాంధీ చూపిన మార్గంలో నడుద్ధామని పిలుపునిచ్చారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ పాత కీలకమైందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఆర్యవైశ్య మహసభ నాయకులు గుబ్బా కిషన్, గోవింద శ్రీనివాస్, కొండూరు కృష్ణయ్య, అప్పయ్యంల్లి శ్రీనివాస్, పాలకూర రవిగౌడ్ సభ్యులు తదితరులు ఉన్నారు.


కల్వకుర్తిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో
గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఘనంగా మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు**

కల్వకుర్తి మున్సిపాలిటి కార్యాలయంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహనేతల చిత్రపటాలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో పాటు మున్సిపాలిటి కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా కల్వకుర్తి పట్టణంలోని గాంధీ విగ్రహాలకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పూలమాలలు వేసి నివాళులర్పించి గాంధీజీ మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న దృశ్యం


కల్వకుర్తి మున్సిపాలిటి కార్యాలయంలో
గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పిస్తున్న దృశ్యం

# భక్తుల కొంగుబంగారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి...

**- ఈ నెల 03 నుంచి దసరా శరన్నవరాత్రోత్సవాలు... - ఉత్సవాలకు ఏర్పాట్లను పూర్తి చేసిన నిర్వాహకులు**

**కల్వకుర్తి, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** గత 36 సంవత్సరాల నుంచి నేటి వరకు త్రికాలములందు దూప, దీప నైవేద్యములతో ఆధ్యాత్మిక కేంద్రంగా నిత్యం వేద పఠనములతో, మంత్రోచ్చారణలతో మహిమాన్వితముగా పవిత్రను చేకూర్చి పరిసర ప్రాంతాల్లో పేరుగాంచిన దేవాలయంగా కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయం వెలుగొందుతుంది. భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీశ్రీశ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు ఈ నెల 03 నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ ఫౌండర్ ట్రస్టి జూలూరి రమేష్‌బాబు అన్నారు. పది రోజుల పాటు ఉత్సవాలను అంగరంగా వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేశారు. అమ్మలగన్నయమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ, ఆది పరాశక్తియైన కన్యకాపరమేశ్వరి దేవిని ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసము నందు పది దినములు పది అవతరాల్లో అలంకరించి పూజించించడం అనవాయితీ. ఈ నెల 02 నుంచి అక్టోబర్ 13వ తేదీ వరకు అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఇక్కడికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టి జూలూరి రమేష్‌బాబులు తెలిపారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా రంగులతో, విద్యుద్ధీపాలతో, పచ్చటి తోరణాలతో శోభాయమానంగా అలంకరించామన్నారు. ఉత్సవాలను తిలకించేందుకు ప్రతి ఏటా కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులవుతారన్నారు.



శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం (ఇన్‌సెట్లో)
కన్యకాపరమేశ్వరి మూల విరాట్

**దేవి శరన్నవరాత్రోత్స వాల్లో అమ్మవారి అలంకరణలు...**

ఈ నెల 03న వాసవీమాత గజలక్ష్మి అలంకరణ, 04న ధనలక్ష్మి అలంకరణ, 05న శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ, 06న రాజ రాజేశ్వరి దేవీ అలంకరణ, 07న లలితా త్రిపుర సుందరి దేవీ అలంకరణ, 08న బాలత్రిపుర సుందరిదేవి అలంకరణ, 09న సరస్వతి దేవీ అలంకరణ, 10న దుర్గాదేవి అలంకరణ, 11న మహిషాసుర మర్దినిపుష్పాలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారని, 12న వాసవీ కన్యకా పరమేశ్వరి దేవీ అలంకరణలో వాసవిమాతను అలంకరిస్తారు. ఈ నెల 13న అమ్మవారి శోభయాత్ర కార్యక్రమాన్ని భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్ ట్రస్టి రమేష్‌బాబు, దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు తెలిపారు. దేవి శరన్నవరాత్రో తవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి:ఎంపిడిఓ మోహన్‌లాల్

**ఉప్పునుంతల, అక్టోబరు 02 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి అని ఎంపిడిఓ, ఉప్పునుంతల గ్రామ ప్రత్యేక అధికారి మోహన్‌లాల్ అన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలో అన్ని గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ మోహన్‌లాల్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేయాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనుల పట్ల గ్రామసభలు నిర్వహించి చర్చించాలని ఎంపిడిఓ తెలిపారు. రైతుల వ్యవసాయ పొలాలలో పనులకు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. పంట పొలాలకు ఫీడర్ ఛానల్, రోడ్లను ఏర్పాటు చేసేందుకు నిర్మించినట్లు ఎంపిడిఓ తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు ఎంపిడిఓ మోహన్‌లాల్ తెలిపారు అవసరాలను బట్టి గేదెల షెడ్లను నిర్మించుటకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసేందుకు గ్రామసభలో చర్చించినట్లు ఎంపిడిఓ వివరించారు. ఈ గ్రామసభలో ఎంపిడిఓతో పాటు అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.


వెల్టూరు గ్రామసభలో మాట్లాడుతున్న గ్రామ ప్రత్యేకాధికారి సింగోటం

## గ్రామ పంచాయతీకి కేటాయించిన ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలి

**ఉప్పునుంతల, అక్టోబరు02 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్టూరు గ్రామపంచాయతీకి హైదరాబాద్,శ్రీశైలం ప్రధాన రహదారిపై కేటాయించిన ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని ఆ గ్రామానికి చెందిన యువకులు గోష్కె జంగయ్య, ఉప్పరి బాలరాజు, గుద్దటి బాలరాజు, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్టూరు స్టేజీ వద్ద గత 30 సంవత్సరాల క్రితం ఆనాటి ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇండ్ల ప్లాట్లను పంపిణీ చేసినట్లు వారు గుర్తు చేశారు. మిగిలిన కొన్ని ప్లాట్లను గ్రామ పంచాయతీకి ఓపెన్ ప్లాట్లుగా కేటాయించి నట్లు వారు వివరించారు. గ్రామ పంచాయతీకి చెందిన ప్లాట్లను కొంతమంది ఆక్రమించి విక్రయిస్తున్నట్లు వారు ఆరోపిం చారు. ఆక్రమణకు గురైన గ్రామ పంచాయతీ ప్లాట్లను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని వారు కోరారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసిన లే అవుట్‌లలో గ్రామ పంచాయతీకి కేటాయించిన 10శాతం స్థలాన్ని స్వాధీనం పరచుకోవాలని వారు కోరుతు న్నారు. కబ్జాకు గురైన పంచాయతీ ప్లాట్ల హద్దులను గుర్తించి బోర్డులను ఏర్పాటు చేయాలని వారు కోరారు.


వెల్టూరు స్టేజీ సమీపంలో ప్లాట్లను
స్వాధీనం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి వినతి

### అక్టోబరు 9న తెలంగాణ ప్రజా ఫ్రండ్

# ఆవిర్భావ సదస్సును విజయవంతం చేద్దాం

**గద్వాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ప్రజాస్వామిక తెలంగాణకై అందరూ కలిసి పోరాటం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. గద్వాల జిల్లా కేంద్రంలో స్మృతి వనంలో వివిధ ప్రజా సంఘాలు నాయకులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. అక్టోబర్ 9న జరిగే తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ బాధ్యులు శంకర్ ప్రభాకర్ అన్నారు. సంఘం ఏర్పడి నేటికీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తొమ్మిదో తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అవిర్భవ సదస్సును మేదావులు, ప్రజాస్వామికవాదులు, రైతులు ప్రజలు, విద్యార్థులు విజయవంతం చేయాలన్నారు. సంఘం ఏర్పడిన నాటి నుండి ప్రజా సమస్యలపై నిరంతరం కొట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కీలక భూమిక పోషించి రాష్ట్రాన్ని స్వతంత్ర రాష్ట్రంగా సాధించడం, సాధించుకున్న తెలంగాణ నుు నాయకులు నాగు మళ్ళీ ప్రజలను సమస్యల వలయంలోకి నెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ కాదని ఇది దొరల చేతుల్లో బంధింపబడ్డదని ప్రజా స్వామిక తెలంగాణకు పిలుపు నిచ్చారు. నేడు ప్రజలకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా సమస్యలను గాలికి, వదిలీ ప్రజలను విధ్వంసం చేసే హైడ్రాలంటి పనులకు పూనుకుందన్నారు ఇది కేవలం పేదల కొరకే తప్ప బడాబాబుల జోలికి వెళ్ళదన్నారు. పేదలు కట్టుకున్న ఇళ్ళను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ శంకర్ ప్రభాకార్, పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎండీ సుభాన్, టీపీఎఫ్ విద్యార్థి నాయకులు నాగి రెడ్డి, నాగరాజు, స్వామి, సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.


కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రజాసంఘాల ప్రతినిధులు

## మహనీయుల అడుగుజాడల్లో పయనిద్దాం..

**అహింస మార్గాన స్వతంత్ర సాధకుడు - మహాత్మా గాంధీ**

**సంస్కరణలకు ఆధ్యుడు - లాల్ బహుదూర్ శాస్త్రి**

**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి**


మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు

**పెబ్బేరు అక్టోబర్ 02 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో మహనీయులు మహాత్మ గాంధీ 155వ జయంతి వేడుకలు, దేశ 2వ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి 120 జయంతి సందర్భంగా స్థానిక సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన లాల్ బహుదూర్ శాస్త్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ...దేశ 2వ ప్రధానిగా శాస్త్రి విలువలతో కూడిన రాజకీయాలకు నాంది పలికారని జై జవాన్,జై కిసాన్, నినాదాన్ని ఇచ్చి, దేశ పౌరులను ఉత్తేజపరచడం జరిగిందని అన్నారు. అనంతరం 9వ వార్డ్ లో గల మహాత్మ గాంధీ విగ్రహం దగ్గరకు టౌన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డప్పు వాయిద్యాలతో మహాత్మ గాంధీ విగ్రహం వరకు చేరుకుని, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని అహింస మార్గాన దేశానికి స్వతంత్రం సిద్ధింప చేసారని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమం పలు గ్రామాలు మాలపల్లి, శాఖాపూర్, రాంపురం,సుగూర్ గ్రామాల్లో చేపట్టారు. ఈ కార్యక్రమం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కార్పాకల వెంకట్ రాములు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోద్ నీ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, నాయకులు దయాకర్ రెడ్డి, యుగేంధర్ రెడ్డి, డైరెక్టర్ రాములు,రామన్ గౌడ్ ఎల్ల స్వామిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

## సిసి కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ : సీఐ



సిసి కెమెరాలు ఏర్పాటుకు 50 వేల రూపాయలు విరాళంగా ఇస్తున్న గ్రామస్తులు

**ఆత్మకూరు అక్టోబర్ 02 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారానే నేరాల నియంత్రణ సభ్య పడుతుందని ఆత్మకూర్ సీఐ శివకుమార్ ఎస్సై నరేందర్లు తెలిపారు. ఈ మేరకు గడచిన 15 రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలలో సిసి కెమెరాలు ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో బుధవారం రోజు మండలంలోని బాలకృ ష్ణపూర్ గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు ముందస్తుగా 50 వేల రూపాయల విరాళాన్ని ఆత్మ కూర్ సిఐ ఎస్సైలకు అందజేశారు.తమ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి నేరాల నియంత్రణ కు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేయడంతో సిఐ ఎస్సైలు సానుకులంగా స్పందించి త్వరలోనే సిసి కెమెరాలు ఏర్పాటుకు ఎస్పీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఇప్పటికే మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా ఆరేపల్లి పెండించర్ల గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని బాలకృష్ణపూర్ గ్రామస్తులు స్వచ్ఛందంగా 50 వేల రూపాయలు సిసి కెమెరాల ఏర్పాటు కకోసం విరాళంగా అందజేయడం శుభపరిణామణి వారు తెలిపారు.

## దహన సంస్కారాలకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



మృతురాలు భర్తకు ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

**పెబ్బేరు అక్టోబర్02,ప్రభాతవార్త:** పెబ్బేరుమండలం తోమాలపల్లి గ్రామంలో గుడిసె మైసమ్మ మరణిం చిన విషయాని గ్రామ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి స్పందించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దహన సంస్కారాల ఖర్చు నిమిత్తం 5000 రూపాయలను కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా వారి కుటుంబానికి అందజేయాలని తెలియజేశారు. గుడిసె మైసమ్మ గతవారం రోజుల కిందట హైదరాబాదులో సైకిల్ మోటార్‌పై నుండి కింద పడి తలకు బలమైన గాయాలు తగలడంతో ఉస్మానియా హాస్పిటల్‌లో నిన్న రాత్రి మృతి చెందడం జరిగింది. పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఎస్సురేందర్‌గౌడ్,మార్కెట్ డైరెక్టర్‌రామన్‌గౌడ్, కేరాములు, మహాదేవుడు, రమేష్, అశోక్,బక్కన్న,శీను,అశోకు,సింగిల్ విండో వైస్‌చైర్మన్ మహాదేవుడు,శివ ,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని వినతి



**తెల్కపల్లి,అక్టోబరు 02 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ బుధవారం అంగన్‌వాడి ఉపాధ్యాయులు పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా గ్రామసభకు హాజరైన వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిపిడిపి ప్రణాళికలో భాగంగా తెల్కపల్లిలో 5 అంగన్‌వాడి సెంటర్లు ఉండగా ఇందులో రెండు ప్రభుత్వ భవనాలు ఉన్నాయని 1 కేంద్ర ప్రాథమిక పాఠశాల కాంప్లెక్స్‌లో ఉందని మిగతా రెండు అంగన్‌వాడి సెంటర్లకు సొంత భవనాలు లేవని అద్దె భవనాలకు ప్రభుత్వం నామమాత్రంగా రూ. 500లు ఇస్తుందని అన్నారు. ప్రస్తుతం తయారు చేసే జిడిపిలో భాగంగా అంగన్‌వాడి కేంద్రాలు, ప్రభుత్వ భవనాల దగ్గర మరుగుదొడ్లు, కంపౌండ్‌లు నిర్మించాలని అద్దె భవనాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ ప్రాంగణంలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు లక్ష్మమ్మ, విజయలక్ష్మి, అంగన్‌వాడి టీచర్లు డి.చంద్రకళ, అక్బర్,రాధ,రామచంద్రమ్మ, విబికెలుపరహత్‌బేగం,నీలమ్మ, విజయ్, సృజన పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు దేవీ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ

**నారాయణపేట టౌన్,అక్టోబరు 02 ప్రభాతవార్త:** జిల్లా ప్రజలు దేవి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత విగ్రహాలను జిల్లాలో మొత్తం 146 విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దుర్గామాత విగ్రహాల దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని మంటపాల దగ్గర ఆర్గనైజర్స్ బాధ్యత కలిగిన ఇద్దరు వ్యక్తులు 24/7 ఉండాలని వారు మండపాల దగ్గర అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. మండపాల దగ్గర పోలీస్ పాయింట్ బుక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీసులు తనిఖీ చేసే సమయాలలో ఆర్గనైజర్స్ సహకరించాలని కోరారు. దుర్గామాత పూజలకు, సందర్శనానికి వచ్చే ప్రజలకు మహిళలకు, యువతులకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్‌లు ఏర్పాటు చేయాలని, మంటపాల దగ్గర కరెంటు సమస్య లేకుండా వైర్లు కిందకు వేలాడకుండా జాగ్రత్తలు పాటించాలని,మంటపాల దగ్గర ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అగ్ని ప్రమాద నివారణ గురించి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

## తుర్క కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అబూబకర్

**చిన్నచింతకుంట,అక్టోబరు 02 ప్రభాతవార్త:** తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మండలంలోని సీతారాంపేట గ్రామానికి చెందిన అబుబాకర్‌ను, రాష్ట్ర గౌరవ సలహాదారులుగా వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం బాలకృష్ణాపూర్ గ్రామానికి చెందిన చోటే హుస్సేన్ సాబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోని తురక కాశ సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తామని, తుర్క కాశ సంక్షేమానికి ప్రభుత్వం ఫలాలు అందేలా శక్తి వంచన లేకుండా పని చేస్తామని వారు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా, రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీకురుమన్న కొండ

**చిన్నచింతకుంట,అక్టోబరు 02 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండకు భక్తులు పోటెత్తారు. బుధవారం పెద్దలను స్మరించుకునే అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి భక్తులు మోటార్ సైకిళ్ళు, ఆటోలు, కాలినడకన స్వామివారి కొండకు ఉదయాన్నే చేరుకున్నారు. కొండ దిగువ నుంచి ప్రధాన మెట్లమార్గంలో క్యూలైన్లలో నిల్చుని స్వామివారి ప్రధానాలయంకు చేరుకుని శ్రీ కురుమన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొందరు భక్తులు మొక్కుల రూపేణా మెట్టు మెట్టుకు కొబ్బరికాయ కొడుతూ కురుమూర్తి వాసా గోవిందా అంటూ నామస్మరణతో కురుమతి గిరులు పులకరించాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## రక్తనిధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్,అక్టోబరు 02 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకును స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో అన్ని రకాల మందులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు చేసేందుకు కావాల్సిన సిబ్బందిని కూడా నియమించాలని ఉన్నత అధికారులను కోరారు. మక్తల్‌కు కేటాయించిన అంబులెన్స్‌ను జిల్లాకు పంపించడం జరిగింది. నేషనల్ హైవే రోడ్డు ఉన్నందున ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కాబట్టి తిరిగి ఆ వాహనాన్ని మక్తల్‌కు కేటాయించాలని ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో బాలకృష్ణరెడ్డి, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, మక్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పలజైపాల్ యాదవ్‌కు మర్రి నివాళి

**బిజినపల్లి,అక్టోబరు 02 ప్రభాతవార్త:** మంగనూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అప్పల జైపాల్‌యాదవ్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జైపాల్ మరణం యాదవ కులస్తులకు తీరని లోటని వ్యక్తిగతంగా మంచిపేరు తెచ్చుకున్న జైపాల అకాల మరణం బాధ కలిగించిందన్నారు. మృతుని కుటుంబానికి తన వంతుగా సహాయ సహకారాలు అందించడంలో ముందుంటానని మర్రి హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ టిఆర్‌ఎస్ నాయకులు సురభి శేఖర్‌రావు, ఇండ్ల పద్మమ్మ, జహంగీర్, గోపినాయక్ తదితరులు ఉన్నారు.

## కొల్లంపల్లిలో గ్యాస్ సిలిండర్ పత్రాలు పంపిణీ

**నారాయణపేట టౌన్,అక్టోబరు02 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధి జయంతి వేడుకలు బుధవారం మండలం కొల్లంపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామసభలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే గ్యాస్ సిలిండర్ల పత్రాలను స్థానిక ఎమ్మెల్యే చిట్టె పర్ణికరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఏపిఎం గోపాల్, గ్రామ అధికారి ఖాదర్ హుసేన్, సెక్రెటరీ సమక్షంలో రూ.500లకే గ్యాస్ సిలిండర్ సబ్సిడి పొందిన గ్రామ ప్రజలకు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్‌గౌస్, శ్రీనివాస్‌రెడ్డి, బారు సాయిరెడ్డి, కుర్వసాయిలు, శేషి వెంకటయ్య, మహ్మద్ రఫీ, యాదయ్య, రఘుపతిరెడ్డి, సబితా, రాము, మల్లేష్, తుపలప్ప, బోన్‌పల్లి సాయిలు, బాల్‌రాజ్, కుర్వ బాలప్ప పాల్గొన్నారు.

# బతుకవమ్మా.. బతుకమ్మ

■ గ్రామాల్లో మహిళల సందడి

■ కోలాహాలంగా మారిన గ్రామాలు



బతుకమ్మ ఆడుతున్న మహిళలు



**వంగూరు, అక్టోబర్ 02,ప్రభాతవార్త:** విజయదశమి పర్వదినం సందర్భంగా చాలా చోట్ల దుర్గామాతను పూజిస్తే తెలంగాణలో మాత్రం బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ అంటేనే అందరికి గుర్తుకొచ్చేది రంగు రంగుల పూలను తీసుకొచ్చి అందమైన అలంకారంలో పేర్చి ఈ బతుకమ్మ వేడుకలను చూడముచ్చటగా నిర్వహిస్తారు. బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రంలో అశ్వయుజ మాస శుద్ధి పాఢ్యమి నుంచి 9 రోజుల పాటు నిర్వహిస్తారు. బతుకమ్మ పండుగ దసరా పండుగకు 2 రోజుల ముందు మొదలవుతోంది. ఈ పండుగతో పాటు విజయదశమి పర్వదినాన్ని కూడా ఎంతో విశిష్టంగా జరుపుకుంటారు. ఇక్కడి విశేషమేమిటంటే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు ప్రత్యేకమైంది. బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైంది. బతుకమ్మ పండుగ ఎలా వచ్చిందో చరిత్రలో ఎన్నో కథలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతి,సంప్రదాయాలతో ఆడపడుచులు విజయదశమి పర్వదినానికి ముందే తీరొక్క పూలను సేకరించి రంగురంగుల అలంకరణలతో బతుకమ్మను తయారు చేస్తారు. బతుకమ్మ బతుకునీవమ్మా అంటూ ఆడపడుచులు ఒకే చోటుకు చేరి కలిసి మెలిసి బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తారు. పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఆత్మీయతలు కలబోసుకుంటారు. సంతోషకరమైన సందర్భాన్నితెలంగాణ మహిళలందరు ఆనందంగా, ఉలాసంగా జరుపుకుంటూ ఆనందహేళీలో మునిగిపోతారు. 9 రోజుల తర్వాత బతుకమ్మను నిమజ్జానికి తరలిస్తారు. తెలంగాణ గ్రామీణ సమాజంలోనవాబులు పరిపాలించే సమయంలోభూ స్వాములు, పెత్తందారులు,నవాబుల చేతుల్లో నలిగిపోయి ఎంతో మంది ఆడబిడ్డలు ప్రాణాలు కోల్పోయారు. వారి చెవులను చూసి తోటి మహిళలు విచారిస్తూ వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ లేదా బతుకవమ్మా అంటూ దీవెస్తూ తెలంగాణ సాంప్రదాయంలో పాటలుపాడుకుంటూ ఆటలు ఆడేవారు. బతుకమ్మ బతుకమ్మ ఊయ్యాలో... బంగారు ఊయ్యాలో వెనుక ఉండే మర్మం ఇదేనని చరిత్రకారులు చెబుతుంటారు. గౌరి అమ్మవారికి 9 రకాల పువ్వులను సేకరించి బంతి, చామంతి, తంగెడి, రుద్రాక్ష, కుంబడి, వీర, మందారం, గడ్డి పూల వంటి రంగు రంగుల పూలతో బతుకమ్మ ను పేర్చి అమ్మవారికి సమర్పిస్తారు. దీనినే బతుకమ్మ దేవత.. గౌరమ్మగా ఎంతో భక్తితో కొలుస్తూ బతుకమ్మ పండుగను మానవాళికి ప్రకృతి మధ్య సంబంధాలను తెలిపే పండుగగా బతుకమ్మ పండుగను మలుచుకుంటారు. మనుషులందరికి ప్రకృతితో వీడదీయరాని బంధం ఉంటుందని, ప్రతి ఒక్కరు ఎంతో ఆహ్లాదకరంగా ప్రకృతికి దగ్గరగా ఈ పండుగను జరుపుకుంటారు. కుటుంబాను, పాడి పంటలను చల్లగా చూడాలంటూతల్లివారిని వేడుకుంటారు.ఇలాబతుకమ్మ పండుగను 9 రోజుల పాటు నిర్వహించుకొని విజయదశమి పండుగ తర్వాతి రోజు బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. వంగూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మహిళలు ఎంతో చూడముచ్చటగా పోటీతత్వంతో బతుకమ్మలను తయారు చేసి గ్రామంలోని పురవీధుల గుండా బతుకమ్మలను నెత్తిన ఎత్తుకొని పలు ఆలయాలను సందర్శించి ఆలయాల ముందు బతుకమ్మ పాటలు గ్రామీణ ప్రాంతంలో మనుషుల జీవితాలతో ముడిపడిన పాటలను పాడుకుంటూ గత సుతులను నెమరవేసుకుంటూ బతుకమ్మ సంబురాలను ముగింపు చేస్తారు.

# ఉపాధి, ఉద్యోగాలకై పోరాడాలి

### డివైఎఫ్ఐ జిల్లా మహాసభల్లో పిలుపు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి

**మహబూబ్‌నగర్,అక్టోబరు 02 ప్రభాతవార్త:** అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా ఐదవ మహాసభలు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగాయి. ఈ మహాసభలకు ఆనంద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై మాట్లాడుతూ యువతి యువకులు ఉపాధి ఉద్యోగాల కోసం ప్రభుత్వాలపై పోరాడాలని, ప్రతి ఒక్కరికి ఉపాధి, ఉద్యోగం ఇవ్వాలనే నినాదంతో డివైఎఫ్ఐ పోరాడుతుందన్నారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్‌గా భానుప్రసాద్, కో కన్వీనర్లుగా ఆనంద్, నరేష్, శ్రీనునాయక్, విజయ్, సురేష్,సంతోష్, భగవంతు, రాజుఎన్నికయ్యారు. కమిటి సభ్యులుగా పదిమందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ భానుప్రసాద్ మాట్లాడుతూ యువతీ యువకుల హక్కుల కోసంనిర్విరామంగా పోరాడుతామని, దేశసమైక్యత సమగ్రత కోసంకృషి చేస్తామని కుల,మత ప్రాంతాలకు అతీతంగా తమ సంఘం పని చేస్తుందని యువతీ యువకులు డివైఎఫ్‌లో పని చేయడానికి, చేరడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ



**వీపనగండ్ల అక్టోబర్ 02 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలపై ఉద్యమించి పేద ప్రజలకు అండగా నిలవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ సిపిఎం పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన బొల్లారం గ్రామంలో జరిగిన పార్టీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సమావేశానికి ఎం కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, ప్రజా పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక,ఉన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుంది, ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, మండల కార్యదర్శి డి బాల్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ఎం నాగిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు వి కృష్ణయ్య,నాగరాజ్, గ్రామ కార్యదర్శిబాలగౌడ్, నాయకులు ఎం వెంకటస్వామి, తిరుపతయ్య చిట్టెమ్మ, ఓమేశ్వరమ్మ, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శిగాబాలగౌడ్, కమిటీ సభ్యులుగా ఎం కృష్ణయ్య,వీ కృష్ణయ్య,ఎం వెంకట్‌స్వామి, నాగరాజు, తిరుపతయ్య, వెంకటమ్మ,ఓమేశ్వరమ్మ కమిటీకి ఆహ్వానితులుగా పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి ఎన్నిక చేసుకోవడం జరిగింది.

## జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా నాగేశ్వర్‌రెడ్డి నియామకం

**ఇటిక్యాల అక్టోబర్2 ప్రభాతవార్త:** అల్లంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగుళాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డిని నియమిస్తూ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులు జీవో నెంబర్ ఆర్టి 355 ని విడుదల చేసింది. చైర్మన్‌తో పాటు మరో 12 మందిని ఆలయ కమిటీ సభ్యులుగా నియమించారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా వడ్డేపల్లి మండలం కొంకల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎంపీపీ నాగేశ్వర్ రెడ్డి, ని నియమించగా అలాగే కమిటీ సభ్యులుగా అల్లంపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని గుర్తించి ఎంపిక చేశారు. వీరిలో ఆలయ కమిటీ సభ్యులుగా కె.జయన్న,ఎం.జగన్‌మోహన్‌నాయుడు, డి.నాగశిరోమణి,ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ప్యాట్ల విశ్వనాథ్‌రెడ్డి, ఆర్.జగదీశ్వర్ గౌడ్, అడ్డాకుల వెంకటేశ్వరఉ్లు రాములు, కే.గోపాల్, సురేందర్, స్వామి,జోగుల సరస్వతి, జి.వెంకటేశ్వర్లు, జి.పులేందర్‌ను నియమించారు.చైర్మన్‌గా కమిటీ సభ్యులుగా 4వతేది శుక్రవారం పదవి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.ఈ సందర్భంగా జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా, ఆలయ కమిటీ సభ్యులుగా నియమించినందుకు ఏఐసీసీ కార్యదర్శి, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆత్మకూర్ కాంగ్రెస్‌లో రచ్చకెక్కిన వర్గ పోరు

◆ తేల్చుకునేందుకు ఎమ్మెల్యే వద్దకు చేరిన పంచాయితీ?

**ఆత్మకూరు అక్టోబర్ 02 ప్రభాతవార్త:** ఆత్మకూర్ మండల అధికార కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ఒక్క సారిగా రచ్చెక్కింది బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం కాస్త కసా బసాగా మారిందని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుల ద్వారా తెలిసింది.ప్రధానంగా ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో అవినీతి జరిగిందంటూ గత ఐదు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి రాష్ట్ర కల్లుగీతా పారిశ్రామిక విభాగం చైర్మన్ నాగరాజుగౌడ్ నేతృత్వంలో పలు దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తున్నప్పటికి అధికారుల్లో ఎలాంటి చలనం లేదంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే బహిరంగ చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉండగా బుధవారం రోజు కాంగ్రెస్ లోని మరో వర్గం మున్సిపల్ కేంద్రంలో జరిగిన అవతవకలపై చర్యలు తీసుకోవాలంటూ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించడంతో మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంటనే ప్రభుత్వ అతిథి గృహంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం 10:00 నుండి జరిగిన పార్టీ సమావేశం కాస్త మధ్యాహ్నం వరకు కొనసాగినప్పటికి సమావేశంపై ఒకరికొకరు వాదోపవాదాలు చేసుకుని ఇందుకే సరిపోయిందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రభావార్తకు వివరించారు. గత ఐదు నెలలుగా ఆత్మకూరులో ఆందోళనలు కొనసాగిస్తున్నప్పటికి బుధవారం రోజు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఎలా సమర్పిస్తారంటూ ప్రశ్నించడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకే మేము వినతిపత్రం సమర్పించామని బదులు ఇవ్వడంతో ఒక్కసారిగా సమావేశంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నట్లుగా తెలిసింది మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తులిసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మున్సిపల్ ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు రహమతుల్లా తదితరులకు తెలియకుండానే అధికారులకు కలిసి వినతి పత్రం సమర్పించడం ఎంతవరకు సమంజసం అని ఈ విషయంపై మరో మారు సమర్పి వినతిపత్రం సమర్పించిన నాయకులు చేస్తే బాగుటుందని సూచించినప్పటికి ఇరువర్గాల వారు రెచ్చిపోయి ప్రవర్తించారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇలాంటి వర్గ విభేదాలతో పార్టీ నెగకు రాగలగడం ఎంతవరకు సాధ్యపడుతుందంటూ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బహాటంగానే చర్చించుకుంటున్నారు.ఏది ఏమైనప్పటికి ఆత్మకూరు మండల కాంరగెస్ పార్టీలో రచ్చకెక్కిన వర్గ పోరులో ఆధిపత్యం నిరూపించుకునే కార్యక్రమంలోభాగంగా ఎట్టకేలకు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వద్దకు పంచాయతీ చేరినట్లుగా పార్టీ నాయకుల ద్వారా తెలిసింది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో ఆత్మకూరు మండలానికి సంబంధించి నాలుగు వర్గాలుగా విడిపోయారంటూ కొనసాగుతున్న ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన కాంగ్రెస్ నాయకులే పార్టీ పరువును బజారుకీర్చి ప్రజల్లో పార్టీని చులకన చేసే విధంగా వివరిస్తున్నారు అంటూ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాతవార్తతో వాపోవడం విశేషం.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,అక్టోబరు 02 ప్రభాతవార్త:** స్వచ్ఛతా హి సేవవా కార్యక్రమంతో బాటు గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం నారాయణపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునిత పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్మికులుసేవాభావంతో పనిచేసి మంచి గుర్తింపును పొందాలన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘం అధికారులు, కార్మికులు తదితరులు ఉన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం



ఆలయ అభివృద్ధికి విరాళం అందజేస్తున్న దృశ్యం

**మక్తల్,అక్టోబరు 02 ప్రభాతవార్త :** పట్టణంలోని యాదవనగర్ వీరభద్రస్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ జి.బాలకృష్ణరెడ్డి రూ.1,01,000 లను అందజేశారు. ఈ మేరకు బుధవారం ఆలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా నగదును అందజేశారు. అమావాస్యను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గుడెబల్లూరు లక్ష్మీనారాయణ సొంత ఖర్చుతో భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి జి.లక్ష్మారెడ్డి, కోళ్ల వెంకటేష్, గణేష్, కల్లూరి నాగప్ప, కావలి తాయప్ప, ఈసరి నాగప్ప, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ 12వ ర్యాంక్ సాధించిన విద్యార్థినిని సన్మానించిన మాజీ మార్కెట్ చైర్మన్



**పెబ్బేరు అక్టోబర్ 02 ప్రభాతవార్త:** పెబ్బేరు పులపాలక కేంద్రం వెలువడిన డీఎస్సి ఫలితాల్లో 12వ ర్యాంక్ సాధించిన 8వ వార్డుకు చెందిన పి. ఆంజనేయులు కుమార్తె పి.భాగ్యలక్ష్మి కి శాలువా కప్పి సన్మానించి అభినందించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి కార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ ఎండి ముస్తాక్,జనకిరాములు,ఖాజా పివెంకటేశ్వర్లు, బాలరాజు నిజం, రాజగౌడ్, పివిజయ్ కుమార్,మైబూబ్,వై కృష్ణ కుమార్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**ఖిల్లాఘణపురం అక్టోబర్ 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వీరన్న గట్టుపై వెలసిన వీరభద్ర స్వామి దేవాలయంలో ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో కమ్మరి గోపి ఆధ్వర్యంలో నూరు మాసాలుగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా దాతలు భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని కమ్మరి గోపితో పాటు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## స్కార్పియో ద్విచక్ర వాహనం ఢీ: ఒకరి మృతి

**పెబ్బేరు అక్టోబర్ 02 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామ శివారు లిక్కర్ కంపెనీ నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని స్కార్పియో ఢీకొనడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వీపనగండ్ల మండలం కల్వరాల గ్రామానికి చెందిన పాపయ్య(38) అలియాస్ శివశంకర్ యాదవ్ లిక్కర్ కంపెనీలో లారీ నిలిపి ద్విచక్ర వాహనంపై ఎర్రవల్లి వెళుతుండగా రంగాపూర్ శివారు జాతీయ రహదారి 44 పై కర్నూలు వైపు వెళుతున్న తమిళనాడుకు చెందిన కారు వేగంగా వచ్చి ఢీ కొనడంతో పాపయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.ఇతనికి ఒక కూతురు కుమారుడు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**తెల్కపల్లి,అక్టోబరు 02 ప్రభాతవార్త:** అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి. నరేష్ అందించిన వివరాల ప్రకారం దుందుబి వాగు దాసర్లపల్లి గ్రామం నుంచి మండల పరిధిలోని రాకొండ గ్రామం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారంరావడంతో వెంటనే వెళ్లి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. నరేష్ బుధవారం తెలిపారు.

## ఉపాధి పనుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

**లింగాల,అక్టోబరు 02 ప్రభాతవార్త :** మహాత్మాగాంధి జాతీయ ఉపాధి పథకం కిందపొలాల్లో పనులు చేసుకునే రైతులు దంఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ ఆంజనేయులు కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పనులపై గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉపాధి పనుల్లో భాగంగా రైతులు వచ్చే వేసవికాలంలో పొలాల్లో వివిధ రకాల పనులు చేసుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని రైతులను కోరారు. అంతకు ముందు ఆయా పంచాయతీలలో కార్యదర్శులు, గ్రామస్తులు కలిసి మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, ఎపిఓ హిమామ్ అలీ, ఈసీ శ్రీనివాసులు,పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి ఊరేగింపు

**నారాయణపేట టౌన్,అక్టోబరు 02 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం యానగుంది గ్రామం సూర్యనంది క్షేత్రంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నారాయణపేట పట్టణంలోని ఏవి మందార్ నివాసం నుండి శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వెండి ఉత్సవమూర్తి, శ్రీవీర ధర్మజ మాణికేశ్వరి మాత చిత్రపటంతో భజన మేళ తాళాల మధ్య పాత బస్టాండ్, చౌక్ సుభాష్‌రోడ్డు మీదుగా సూర్యనంది క్షేత్రానికి బయలుదేరింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటి సభ్యులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి



గాంధీ జయంతి వేడుకల్లో కలెక్టర్ విజయేంద్రబోయి, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 02 ప్రభాతవార్త:** సత్యం, అహింస సిద్ధాంతాలను అనుసరిస్తూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం మహాత్మాగాంధి జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యం, అహింస తన సిద్ధాంతాలుగా, సత్యాగ్రహం ఆయుధంగా బ్రిటిష్ సామ్రాజ్యము ఎదిరించి దేశానికి స్వాతంత్ర్య సముపార్జన చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. గాంధీ సిద్ధాంతాలు, పోరాటం ప్రపంచ దేశాలను ప్రభావితం చేసినట్లు ఆమె తెలిపారు. మహాత్మా గాంధి హింస అనుసరణీయం కాదని, అహింస, సత్యం సిద్ధాంతాలు పాటిస్తూ గాంధీ ప్రేరణతో సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా ఉద్యమం అనేక పోరాటాలతో ఎందరో త్యాగధనుల త్యాగం ఫలితమే ఈ రోజు మనం స్వాతంత్ర్యం అనుభవిస్తున్నట్లు తెలిపారు. పరిశుభ్రత ఉంటేనే గ్రామాలు ఆరోగ్యంగా ఉంటాయని, గాంధీ కలలు కన్న సిద్ధాంతాలు ఆచరణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని ఆమె అన్నారు. వారు చూపిన మార్గంలో ప్రయాణించి దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు, ఆదర్శాలుస్వచ్ఛత, పరిశుభ్రత, స్థానిక స్వపరిపాలన గుర్తు చేస్తూ ప్రభుత్వం గాంధీ స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నట్లు తెలిపారు. అంకితభావం పట్టుదల, వ్యక్తిగత స్వార్థం లేకుండాప్రతి ఒక్కరూదేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు, డిఆర్‌డిఓ నర్సింహులు, డిపిఓ పార్థసారథి,డిపిఆర్‌ఓ శ్రీనివాస్, చేనేత జౌళిశాఖ ఏడి బాలు, ఎల్‌డిఎం భాస్కర్,కలెక్టరేట్ ఏఓ శంకర్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఉప్పునుంతల,,అక్టోబరు 02 ప్రభాతవార్త:** జాతిపిత శాంతిదూత బాపూజీ జయంతి వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గాంధీజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపిడిఓ మోహన్‌లాల్, ఆర్య వైశ్య సంఘం నాయకులు పాపిశెట్టి కుమారస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మైనార్టీ నాయకులు మజీద్, కమిటి సభ్యులు అబ్దుల్ గఫార్, పాపిశెట్టి బాలచంద్రయ్య, కొత్త అచ్యుతారెడ్డి, దాచేపల్లి కుమారస్వామి, బిల్లకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

**దేవరకద్ర,అక్టోబరు 02 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం జాతిపితా మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత యంపీడీఓ కార్యాలయం వద్ద నున్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు,గ్రామపెద్దలు,యువకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. -దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీ వద్ద బుదవారం జాతిపితా మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీనివాస్‌రావు,ఈఓ సీత్యానాయక్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కౌకుంట్ల మండలంలో బుధవారం జాతిపితా మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీలనాయకులు,గ్రామపెద్దలు, యువకులు ,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**లింగాల,అక్టోబరు 02 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ అనుసరించిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు ఉల్లంగొండ్ల రాజు అన్నారు. బుధవారం లింగాల మండల కేంద్రంలోని ఏకలవ్య చౌరస్తాలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ముక్తార్, సామాజిక వేత్త బాలాజీ, మాజీ సర్పంచ్ మల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీశైలం, మాజీ వైస్ ఎంపిపి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**బాలానగర్,అక్టోబరు 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం బాలానగర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకకులు కెఎస్‌ఆర్ వెంకట్‌రెడ్డి, హరిసింగ్‌నాయక్, వెంకట్ నాయక్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు పొట్లపల్లి యాదయ్య, ఎస్టీసెల్ అధ్యక్షులు భద్రునాయక్,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీక్, కుర్వ శ్రీను, బుజ్యానాయక్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్,,అక్టోబరు 02 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగాఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డివిచారి,సెక్రెటరీ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి అంజన్‌ప్రసాద్, సీనియర్ సభ్యులు బి. కొండయ్య, అనుగొండ శ్రీనివాసులు, కోళ్ల వెంకటేష్, చందాపురం చంద్రశేఖర్, నాగరాజు, కొండా విజయ్‌కుమార్, అంబాదాస్ రావు, మామిళ్ల పృథ్వీరాజ్, శరణప్ప, కట్ట వెంకటేష్, రవికుమార్‌గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ,అక్టోబరు02 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో బుధవారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మందిపల్లి అశోక్‌కుమార్ నేతృత్వంలో స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో ఘనంగా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి.కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవిందర్, వేముల జగన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి బండి యాదవకుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్, నాయకులు ఎం.రామస్వామి, బండి నాగరాజు, విక్రంతేజ్‌గౌడ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

**అమరచింత అక్టోబర్ 02 ప్రభాతవార్త:** స్వాతంత్ర సమరయోధులు మహాత్మ గాంధీ జయంతి వేడుకలు బుధవారం అమరచింత మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం,ఎంపీడీఓ కార్యాలయం,మున్సిపల్ ఆఫీసులో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అలాగే అమరచింత పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య భవనం నుండి ర్యాలీగా వెళుతూ అమరచింత బస్టాండ్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మోదీ మనోహరాజు,మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ నాగ భూషణం గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ గోపాల్,ఎంపి ఓ నరసింహులు,మున్సిపల్ కమిషనర్ ,నూరల్ నజీబ్ పాల్గొన్నారు. అమరచింత పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కేజీ మహేందర్‌రెడ్డి ఎన్ఎం అరుణ్ కుమార్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మండలంలో వివిధ కార్యాలయాలు గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

**కొత్తకోట అక్టోబర్ 02 ప్రభాతవార్త:** జాతిపీత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని కొత్తకోట పట్టణ చౌరస్తాలో మహాత్మగాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి అచలపక్షం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేసిని, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, టౌన్ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నాగరావు బీచుపల్లి, షుగర్ ఫ్యాక్టరీ చైర్మన్ గొల్లబాబు రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఎన్‌జె బోయేజ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పద్మ అయ్యన్న, సంధ్య రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, జేసిబి రాములు,బాల్‌రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సలీమ్ ఖాన్, సుభాష్, మోహన్‌లాల్, అంజియాదవ్, కృష్ణారెడ్డి,నీల వర్ధన్ రెడ్డి,యుగేందర్,ముజీబ్, బాలరాజు, యూత్ టౌన్ అధ్యక్షులు దిలీప్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు ముస్తాఫా, వలుగుమాన్ శ్యామ్, శ్రీనుజీ, పస్పుల రమేష్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ అక్టోబర్02 ప్రభాతవార్త:** దేశానికి స్వాతంత్రం సిద్ధించిన మహాత్మ గాంధీ ఆశయ సాధన కోసం యువకులు ముందుండాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఎస్సై నరేందర్లు తెలిపారు. బుధవారం రోజు మహాత్మగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్లో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి సీఐ ఎస్సైలు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై లుబీచుపల్లి రోషన్నహెడ్ కానిస్టేబుల్ మునీశ్వర్‌రెడ్డి పోలీస్ సిబ్బంది బాలు ఫయాజ్ భీమయ్య తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట,అక్టోబరు 02 ప్రభాతవార్త:** అహింసావాది, స్వాతంత్ర సమరయోధులు మహాత్మాగాంధి జయంతి సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో మహాత్మునికి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో ఉపాధి హామీ పనులు గుర్తించడంపై సభలో ప్రస్తావించారు. ఊకచెట్టు వాగులో త్రాగునీరు కలుషితం అవుతూ మండల కేంద్ర ప్రజలు త్రాగలేకపోతున్నారని చెక్‌డ్యామ్ తొలగిస్తేనే వాగులోని నీరు తాగడానికి ఉపయోగపడుతుందని వెంటనే చెక్ డ్యామ్‌పై తొందరలో నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను అధికారులు శాలువాతో సత్కరించారు.

**బిజినపల్లి,అక్టోబరు02 ప్రభాతవార్త:** సత్యాగ్రహమే ఆయుధంగా తెల్లదొరలపై అలుపెరగని పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించిన వ్యక్తి గాంధీ మహాత్ముడు అని మాజీ ఎంపిపి పుప్పాల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంధం వెంకటేశ్వర్లు, సూరంపల్లి శివకుమార్, శివగణేష్, మేడిశెట్టి రమేష్, లగిశెట్టి ప్రవీణ్, హరీష్, పరుచూరి సుబ్రహ్మణ్యం, గుబ్బ రాములు, కరుణాకర్, కొత్త బాలరాజ్, కృష్ణమోహన్, పెద్దలు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**భూత్పూర్,అక్టోబర్2,ప్రభాతవార్త:** జాతిపిత,పూజ్య బాపూజీ మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు బుధవారం భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు.భూత్పూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన జయంతి వేడుకలకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్), భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.భూత్పూర్ పట్టణ జాతీయ రహదారి కూడలిలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే జీఎంఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గాంధీ ఆశయాల మేరకుప్రతి ఒక్కరూ నడుచుకోవాలని,గాంధీ చూపిన సత్యం, అహింస మార్గాలల్లోనే పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్ నాయకులు లిక్కి విజయ్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్ప,గోవర్ధన్‌గౌడ్, సంజీవరెడ్డి,దెందిలక్ష్మికాంత్‌రెడ్డి,బజార్ పరుశురాం,నర్సింహులు,లిక్కి రాజేశ్‌గౌడ్, కోరె పవన్,మంగళి వెంకటనారాయణ,కొండయ్య,శ్రీనివాసులు, కిష్టయ్య తదితరులు హాజరయ్యారు.

**అన్నాసాగర్‌లో:** భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గాంధీజీ చూపించిన అహింసా మార్గాన్ని ప్రతి ఒక్కరూ పాటించి దేశంలోశాంతియుత వాతావరణంనెలకొల్పాలని సూచించారు. స్వరాజ్యంసాధించిన గాంధీగ్రామ స్వరాజ్యం సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని పూజ్య బాపూజీ గాంధీ కలలు కన్నారని పేర్కొన్నారు.

**భూత్పూర్ పీఎస్‌లో:** గాంధీ జయంతిని పురస్కరించుకుని భూత్పూర్ పోలీస్ స్టేషన్‌లో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పీఎస్ ఎస్సై చంద్రశేఖర్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఎఎస్సై సాగర్,పీసీలు మొగిలిరెడ్డి,నవీన్ పాల్గొన్నారు.

**పోతులమడుగులో:** పల్లెటూళ్లే దేశానికి పట్టుకొమ్మలని,గ్రామాలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని,గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డితోపాటు నాయకులుహరియానాయక్, నర్సింహులు, కిష్టయ్యతో పాటు ఎంపీడీఓ ప్రభాకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**వెల్దండలో:** మహాత్మా జాతిపితను పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గ్రామసభలు నిర్వహించారు.మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పనుల తయారీ, అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ ఈశ్వర్‌జీ, సిబ్బంది, గ్రామస్తులు, కూలీలు తదితరులు ఉన్నారు.



మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్









**గద్వాల అక్టోబర్ 2 ప్రభాతవార్త:** గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీజీ 155వ జయంతి సందర్భంగా చింతల పేట సమీపంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగు గోవిందు ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ గ్రంథాలయం చైర్మన్ జంబు రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్లు మురళి, శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, నరహరి, శ్రీనివాసులు, నాయకులు రామయ్య, సతీష్, గోవిందు, ధర్మనాయుడు బంగి సుదర్శన్, షుకూర్,కురుమన్న, సంఘాలనర్సింహులు, ప్రవీణ్, ముబీన్, గంట రమేశ్, దేవన్న, రామాంజనేయులు, గువ్వల గోపాల్, శ్రీనివాస్ యాదవ్, యంకె ప్రణీల్, వద్దేరాజు, రంజిత్, పరమేశ్, గోవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

**గోపాల్‌పేట అక్టోబర్ 02 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర గాంధీ విగ్రహం కు పూలమాల వేసి,కొబ్బరికాయలు కొట్టి గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్ పేట టౌన్ లోని వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ గాంధీజి సత్యం,అహింస మార్గమే నేటికి ఆదర్శమని,జాతిపిత మహాత్మగాంధీ మార్గం అనుసరణీయమని,ఆయన జీవితం అందరికి ఆదర్శనీయమని తెలిపారు. మహాత్మ గాంధీ శాంతియుత పోరాటంతోనే స్వాతంత్రం సాధించామని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ పేట మండల వివిధ పార్టీల నాయకులు ,కార్యకర్తలు,యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.











# మహాత్ముడి అడుగుజాడల్లో నడుద్దాం!

◆ గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** జాతిపిత గాంధీజి అందరికి ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో భారత స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గాంధీజీ విగ్రహానికి మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హింసకు తావు లేకుండా భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన ఘనత మహాత్మాగాంధీజికే దక్కిందన్నారు. బాపూజీ కలలు కన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో గాంధీజి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మాజీ గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గాంధీజి జయంతివేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు పర్వత్‌రెడ్డి,మట్ట వెంకటయ్యగౌడ్,వెంకట్‌రెడ్డి, రషీద్, పుల్లయ్య, తలారి నర్సింహ్మ, శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్ ముదిరాజ్, హామీద్, కిష్టాలు, ఆర్యవైశ్య మహసభ నాయకులు మిర్యాల రాజయ్య, కృష్ణ, బిక్కుమండ్ల శ్రీను, సంతోష్, వాసవీక్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.



వెల్దండలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి : మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**

ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవరం గాంధీజయంతిని పురస్కరించుకొని వెల్దండ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలోని గాంధీ విగ్రహానికి స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసమార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా మధుసూదన్‌రెడ్డి, యాదగిరి, రాజునాయక్, తిర్మల్‌రావు, పాండు, నాగయ్య, అశోక్, కొండలుయాదవ్, ప్రసాద్‌తో పాటు తదితరులు ఉన్నారు.



# తక్కశిలలో జాతపిత మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

**ఇటిక్యాల అక్టోబర్ 2, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతలైన అహింసతో ప్రపంచాన్ని ఏకతాటి పైకి తీసుకురాగలమని నమ్మి స్వాతంత్ర పోరాటంలో పోరాడి దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన గొప్ప వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా ఉండవల్లి మండలం తక్కశిల గ్రామంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు గ్రామస్తులతో కలిసి అవిష్కరించారు. అంతే కాక మార మునగాల గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి అలాగే అంబేద్కర్‌విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అలాగే మారము నగాల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త గొల్ల వెంకట్రాముడు మృతిచెందగా ఆయన భార్యకు పార్టీ పరంగా 2 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు., ఇటిక్యాల మండలం సాసనూల్ గ్రామానికి చెందిన సుజాత ఆపరేషన్ నిమిత్తం 1 లక్ష 50 వేల రూపాయలు ఎల్ఓసి కాపీని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే విజయుడు అందించారు.



తక్కశిల గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

# మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ప్రపంచ స్ఫూర్తి ప్రదాతలు

## నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్

**గద్వాల అక్టోబర్2, ప్రభాతవార్త:** మన జాతిపిత మహాత్మాగాంధీ లాల్ బహుదర్ శాస్త్రిలు ప్రపంచానికే స్ఫూర్తి దాతలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. పట్టణంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి,చిత్రపటాలకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమితి నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రఖ్యాత స్వాతంత్ర్య కార్యకర్త, భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన పాత్ర పోషించారని,దేశ పితామహుడిగా పరిగణించబడిందని, నిస్సందేహంగా, అతను భారతదేశంలో పేద ప్రజల జీవితాలను కూడా మెరుగుపరిచారని ఆయన జయంతిని ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న గాంధీ జయంతిగా జరుపుకుంటారని తెలిపారు. అలాగే భారత దేశ రెండవ ప్రధానమంత్రిగా లాల్‌బహదూర్ శాస్త్రి దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన కృషి మరువలేనిదని జవహర్ లాల్ నెహ్రూకు,గాంధీకి శాస్త్రీజీ ప్రియ శిష్యుడని, లాల్ బహదూర్ శాస్త్రీజీని అత్యుత్తమ రాజనీతిజ్ఞునిగా పరిగణిస్తారని భారత దేశ చరిత్రలో ఆధునిక కాలంలో స్వాతంత్య పొందిన అనంతరం భారత దేశానికి తొలి విజయాన్ని అందించారన్నారు.1965లో ఇండో పాకిస్తాన్ యుద్ధం సమయంలో దేశాన్ని నడిపించి గెలిపించిన ధీరుడు లాల్ బహుదూర్ శాస్త్రి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట, సమితి జిల్లాకన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యాదర్శి లవన్న, గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కార్తీక్, నాగరాజు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద, మల్దకల్ మండల కార్యదర్శి తిమ్మప్ప, గోపాల్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# మలేషియాలో మహాత్ముడికి ఘన నివాళి



మలేషియాలో గాంధీ జయంతి వేడుకల్లో వెల్దండ రిక్రియేషన్ క్లబ్ సభ్యులు

**వెల్దండ, అక్టోబర్02, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు. వెల్దండ రిక్రియేషన్ క్లబ్ తరుపున మలేషియా టూరులో భాగంగా ఉన్న వెల్దండ రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ అని గుర్తు చేశారు. గాంధీజీ మన భారత స్వాతంత్ర ఉద్యమంలో క్రియాశీలకమైన పాత్ర పోషిస్తూ అహింస, శాంతియుతమే ఆయుధాలుగా మన దేశ స్వాతంత్రం సాధనలో వారి కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో వెల్దండ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, క్లబ్ సభ్యులు వై.విజయేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జంగయ్యయాదవ్, నక్కరకంటి శ్రీనివాస్, బుచ్చయ్య,ఉప్పు ఆంజనేయులు,రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, అల్వాల్‌రెడ్డి, సత్యం, కుమారస్వామి, వైఎస్.రెడ్డి, శేఖర్,పూరి రమేష్, వెంకటరమణారెడ్డి, శేఖర్, శ్రీనివాస్, ఏ.చంద్రయ్య, అలీ తదితరులు ఉన్నారు.

## గాంధీజీ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**తెల్కపల్లి,అక్టోబరు 02 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధి అందించిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారి గ్రామాల ప్రత్యేక అధికారులు అన్నారు. బుధవారం మహాత్మాగాంధి జయంతి సందర్భంగా మండల కేంద్రంలో పరిసర గ్రామాలలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. అదే విధంగా స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి జిపిడిపి ప్రణాళికను రూపొందించారు. కార్యక్రమంలో సంబంధిత మండల, గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.